**Marking Scheme (2022-23)**
**Subject: Telugu (107)**
**Class: XII**

**Time: 3 Hrs.** **Max Marks: 80m**

---

**సూచనలు**

1.విద్యార్థి సమాధానమును గ్రాంధిక భాషలో గాని వ్యవహారిక భాషలో గాని వ్రాయవచ్చును . సమాధాన మునకు కేటాయించిన మార్కులలో అక్షర దోషములు ఎన్ని ఉన్నను 1/8 మార్కులు మాత్రమే తగ్గించాలి.

2. ఒకే దోషము పునరావృతమైన చో దానిని ఒక దోషము గానే పరిగణించాలి

4. మూల్యాంకనం విద్యార్థులను ప్రోత్సహించే విధంగా సాగాలి . అయితే విద్యా ప్రమాణాలు కాపాడటం కూడా మూల్యాంకన కర్తల విధి అని గ్రహించాలి.

**భాగము - ఏ**

**1. కింది గద్యము లను చదివి ఏదైనా ఒక దానిని ఎన్నుకొని అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలను గుర్తించండి.** **6x1=6**

**ఏ)** i) ఈ) పైవన్నీ

ii) అ) బాలకవి వడ్డాది సీతారామాంజనేయులు , పూడిపెద్ధి కాశివిశ్వనాథ శాస్త్రి.

iii) అ) స్వరాజ్య గీతామృతం

iv) ఆ) పూడిపెద్ధి

v) ఇ) 500

vi) ఆ) 336

**బి)** i) ఇ) పాండ్యదేశపు రాజు

ii) ఈ) పైవన్నీ

iii) అ) దీనుల పాలిట

iv) ఆ) గంధపుచెట్ల వనం

v) ఇ) ద్వంద్వ సమాసం

vi) ఈ) ఆ , ఇ

**2) కింది గద్యము లను చదివి ఏదైనా ఒక దానిని ఎన్నుకొని అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలను గుర్తించండి.** **6x1=6**

**ఏ)** i) ఇ) 1336

ii) అ) పాలేగాడు

iii) ఈ) పైవన్నీ

iv) ఈ) పైవన్నీ

v) ఆ) వ్యవసాయం

vi) ఆ) సురవరం రాజారెడ్డి

**బి)**

i) అ) విస్తృతి

ii) అ) 5 నుంచి 10 అంకాలు .

iii) ఆ) ఒకే అంకం కలిగి ఉండటం

iv) అ) నాటకం

v) అ) 2 , 3 అంకాలు .

vi) ఈ ) ఏకాంకికలు

**భాగము - బి**

**3) కింది ప్రశ్నలలో ఆరింటికి సమాధానాలు రాయము. ప్రతి ప్రశ్న కి నాలుగేసి సమాధానాలు ఉన్నాయి. వాటిలో సరైన సమాధానమును ఎన్నుకొని రాయండి . 6x1=6**

i) అ) ప్రతి పద్య పాదంలో రెండో అక్షరం

ii) ఈ) పైవన్నీ

iii) ఆ) UII

iv) ఈ) స, భ , ర , న, మ, య, వ .

v) ఆ) వృత్తజాతి

vi) ఈ ) ఛందస్సు శాస్త్రం

vii) ఆ) నల , నగ , సల , భ , ర , త

**4) కింది ప్రశ్నలలో ఏవైనా ఆరింటికి సమాధానం రాయండి .వాని దిగువ ఇచ్చిన సమాధానాలలో సరిఅయిన దాన్ని ఎన్నుకొని రాయండి 6x1=6**

i) ఈ) ఉపమ

ii) అ) గోరంతలు కొండంతలు చేయుట

iii) ఇ) అర్థతరన్యాసాలంకారం

iv) ఈ ) పైవన్నీ

v) అ) వర్ణ్యము

vi) ఇ) శ్లేషాలంకారం.

vii) ఈ) రూపకాలంకారం

**5. ఈ క్రింది ఆంగ్ల గద్యాంశాన్ని తెలుగు లోనికి అనువదించండి. 1x5=5**

నైతిక ధైర్యం శారీరక ధైర్యానికి ప్రేరణనిస్తుంది. అయితే, ఒక వ్యక్తి ధైర్యంగా ఉండవచ్చు, అతను నైతిక ధైర్యం లేని వరకు ధైర్యమైన చర్య చేయలేడు. సామాజిక సేవ, తోటి జీవుల సంక్షేమం మరియు బలహీనులకు మరియు పేదలకు సహాయం చేయడానికి నైతిక ధైర్యం అవసరం. తుఫాను నది లేదా మండుతున్న అగ్ని నుండి పిల్లవాడిని రక్షించడానికి నైతిక ధైర్యం అవసరం. నైతిక ధైర్యం ఉంటేనే శారీరక ధైర్యాన్ని ఇతరుల సేవకు ఉపయోగించుకోవచ్చు. ఇతరుల కొరకు ప్రమాదాలు మరియు ప్రమాదాలను అర్థం చేసుకోవడానికి ఒక వ్యక్తిని ప్రేరేపించే ఆత్మ యొక్క అంతర్గత స్వరం మాత్రమే. ఈ కోరిక నైతిక ధైర్యం వల్ల వస్తుంది. పరిశుభ్రత, విధి పట్ల అంకితభావం మరియు సమాజ నియమాలకు విధేయత-ఇవి పరిశుభ్రమైన ఆత్మను అభివృద్ధి చేయడానికి సహాయపడతాయి. మన ఆత్మ యొక్క స్వచ్ఛతే నైతిక ధైర్యానికి నిజమైన మూలం.

## భాగము - సి

**6. కింది వానిలో ఏదైనా ఒక అంశమును గురించి 200 పదాలకు మించకుండా వ్యాసము వ్రాయుము? 1x6=6**

ఉపోద్ఘాతం , వ్యాసం ఎత్తుగడలో చూపిన ప్రతిభకు 1 మార్కు

విషయ విశ్లేషణ లో భాగంగా విషయ ప్రాధాన్యత , పరిజ్ఞానం , విషయ పరిశీలన మీద దృష్టి పెట్టినచో 3 మార్కులు

జాతీయాలు సామెతలు సూక్తులు అవసరాన్ని బట్టి ఉపయోగించిన 1 మార్కు

ప్రతిభతో కూడిన ముగింపు ఇచ్చినచో 1 మార్కు

i) డిజిటల్ ఇండియా ii) అడవులు - ప్రయోజనాలు

iii) వార్తాపత్రికలు. iv) విద్యార్థులు దేశభక్తి.

## భాగము - డి

**7. కింది వానిలో రెండు ప్రశ్నలకు సమగ్ర జవాబు రాయండి. 2x5=10**

i) తెలుగుదేశము, వ్యవసాయ ప్రధానమైన దేశము. వ్యవసాయానికి బలము గల మంచి ఎద్దులు, అవసరము. మేలు జాతి ఎద్దులను తయారు చేయడానికి, తెలుగుదేశంలో పూర్వము కొన్ని గ్రామాలలో గ్రామస్థులు, ఒక మాన్యమును ఏర్పాటు చేసుకున్నట్లు, స్థానిక చరిత్రల వల్ల తెలుస్తోంది. ఈ మాన్యానికి, "గెలుపెద్దుల మాన్యము" అని పేరు.

కనుమ పండుగరోజున పశు ప్రదర్శనములు, ఎద్దుల పందెములు జరిగేవి. ఈ పరుగు పందెములో, గ్రామంలో ఎవరి ఎద్దు గెలుస్తుందో, ఆ సంవత్సరానికి "గెలుపెద్దుల మాన్యము", ఆ గెలిచిన ఎద్దు యాజమానికి చెందుతుంది. మరుసటి సంవత్సరం, మరొకరి ఎద్దు గెలిస్తే, ఆ మాన్యము, ఆ ఆసామికి, వెడుతుంది. ఈ మాన్యము, ఈనాటి పందెములలోని 'రోలింగ్ కప్' వంటిది. ఈ గెలుపెద్దుల మాన్యములు, ప్రతి గ్రామంలోనూ లేకపోయినా, పశువులను అలంకరించి కనుమ పండుగనాడు ప్రజలు, వేడుకలు మాత్రం, తప్పక జరిపేవారు.

అక్షర దోషాలు లేకుండా చక్కగా వివరించి వ్రాస్తే 5 మార్కులు

ii) అడిదము సూరకవి, విజయనగరంలో, పూసపాటి విజయ రామరాజు దగ్గర, ఆస్థాన కవిగా ఉండేవాడు. ఒకసారి విజయ రామరాజు, సూరకవిపై కోపం వచ్చి, సూరకవిని తన ఆస్థాన పదవి నుండి తొలగించాడు. తరువాత విజయరామరాజు ఒకసారి బాదుల్లాఖాన్తో యుద్ధం చేయబోయి, ఓడిపోయి తిరిగివచ్చాడు. ఆ సందర్భంలో అడిదము సూరకవి, ఒక చాటుపద్యం ఇలా చెప్పాడు.

"ముల్లు యొక్క వాడి, మెత్తని అరటాకు మీదనే కాని, మంటపై చెల్లదు. అలాగే బీదవారైన తమ మీదనే కాని, విజయ రామరాజు తీక్షత్వము, వాడి, బాదుల్లాఖాను మీద, పనిచేయవు" అని ఆ చాటుపద్యంలో సూరకవి చెప్పాడట అలాగే ఒకసారి విజయ రామరాజు, బాదుల్లాఖానును తరిమివేసిన సందర్భంలో, అడిదము సూరకవి విజయరామరాజును పొగడుతూ, ఇలా చాటువు చెప్పాడట.

"ఢిల్లీ లోపల, గోలకొండ పురి నిండన్, నీ ప్రశంసల్"

విషయం చక్కగా వివరించి పూర్తిగా వ్రాసినచో 5 మార్కులు ఇవ్వవచ్చు.

iii) పూర్వకాలంలో వేడుకలు, వినోదాలు ఎలా ఉండేవో, ప్రాచీన ప్రబంధాల వల్ల కొంత తెలుస్తుంది. ప్రాచీన కాలంలో వసంతోత్సవం, శరదుత్సవం రోజులు, గొప్పవేడుక రోజులు. వసంతోత్సవం, మన దేశంలో వెయ్యి సంవత్సరాల పూర్వం నుండీ, జరిగేది. అయినా రెడ్డిరాజుల కాలంలో, దానికి కొత్త అందము, శోభ వచ్చాయి.

శరదుత్సవము : శరదృతువులో జరిగే ఈ ఉత్సవాలకు, మహాలక్ష్మీ పండుగలు, దేవీ నవరాత్రములు అని పేర్లు. మన పండుగలు అన్నీ, మతమునకు సంబంధించినవే. ఈ పండుగలలో, ప్రజలు మంచి బట్టలు కట్టుకొని, అలంకారం చేసుకొని, వేడుకలు, వినోదాలతో కాలం గడుపుతారు. గ్రామంలోని దేవుడి కల్యాణం, గ్రామదేవత జాతర, కూడా పండుగల వంటివే. ఈ పండుగరోజుల్లో వీధి నాటకాలవారు, తోలుబొమ్మలవారు, దొమ్మర వాండ్రు వచ్చి, ఆటలు ఆడి, ప్రజలను సంతోషపెట్టే ఆచారం ఉండేది.

సమూహి మాన్యం" వల్ల వచ్చే ఆదాయాన్ని, పై విధమైన ఆటపాటల ఖర్చులకు గ్రామస్థులు ఉపయోగించేవారు. వినోద ప్రదర్శకులకు సంవత్సరానికి ఇచ్చే వర్తనలు ఉండేవి. ప్రతి ఏటా ఉచితంగా వీరు ప్రదర్శనలు ఇచ్చి, వీరు తమ తమ వర్తనలను తీసుకువెళ్ళేవారు.

మకరసంక్రమణము (సంక్రాంతి) కూడ, గొప్ప పండుగ. దీనిని 'పెద్ద పండుగ' అనేవారు. ప్రతి ఇంటికీ, సంక్రాంతికి ధాన్యం వస్తుంది. గ్రామములో ప్రతి ఇంటినీ పసుపు, కుంకుమలతో, సున్నం పూతలతో, ముగ్గులతో కన్నుల పండుగగా అలంకరిస్తారు.

భోగి, పెద్ద పండుగ, కనుమ అనే మూడురోజులూ, సంక్రాంతి పండుగ రోజులు. తెలుగుదేశము, వ్యవసాయ ప్రధాన దేశము. వ్యవసాయానికి, మేలు జాతి ఎద్దులు. అవసరము. మేలు జాతి ఎద్దులను తయారు చేసుకోడానికి, పూర్వం కొన్ని గ్రామాల్లో, మాన్యములు ఉండేవి. ఈ మాన్యాన్ని 'గెలు పెద్దుల 'మాన్యము' అనేవారు.

కనుమ పండుగరోజున, పశుప్రదర్శనము, ఎద్దుల పందెములు, జరిగేవి. పరుగు పందెములో గెలిచిన ఎద్దు కల ఆసామికి, ఆ సంవత్సరానికి, ఆ “గెలుపెద్దెల మాన్యము”ను, ఇచ్చేవారు. మరుసటి సంవత్సరం, మరొకరి ‘ఎద్దు గెలిస్తే, ఆ మాన్యమును అతనికి ఇచ్చేవారు.

కోడిపందెములు : సంక్రాంతికి జరుపుకొనే వేడుకల్లో, 'కోడిపందెముల' ఆట తప్పక ఉండేది. ఈ కోడిపందెములు, మన దేశంలో వేయి సంవత్సరాలకు పూర్వం నుండి ఉండేవట. 15వ శతాబ్దంలో వచ్చిన విదేశీ యాత్రికులు, కోడి పందెములను గూర్చి చెప్పారు. సంస్థానాల ప్రభువులకు, 'కోడిపోరు' చాలా ఇష్టమైన ఆట. పెద్దాపురం 'కోడిపుంజుల కథ' ప్రసిద్ధము. కోడి పోరు వల్లనే, పల్నాటి యుద్ధం జరిగింది.

పూర్వం జనుల వేడుకల్లో, వృషభాల పోరు, మేషయుద్ధం, దున్నపోతుల యుద్ధం, ఏనుగుల పోరు, పొట్టేళ్ళ పోరు, వంటివి ఉన్నాయి. 900 సంవత్సరాల క్రితం, ఆనాటి జనానికి ఇష్టమైన వినోదాల గూర్చి, 'మానసోల్లాసము' అనే విజ్ఞానకోశంలో, సోమేశ్వరభూపతి రాశాడు. ఆ గ్రంథంలో మల్లయుద్ధాలు, గజయుద్ధాలు, అశ్వయుద్ధాలు, ఆంబోతులు, దున్నపోతులు, పొట్టేళ్ళు, కోళ్ళ యుద్ధాల గూర్చి చెప్పారు.

Note :- అక్షరదోషాలు లేకుండా విషయ విశ్లేషణతో రాశిని సమగ్రమైన జవాబునకు పూర్తి మార్కులు ఇవ్వవచ్చు.

**8. కింది వానిలో ఒకదానికిసందర్భ సహిత వ్యాఖ్య రాయండి. 1x4=4**

i) కవి / రచయిత పరిచయం: పాఠం పేరు , రచయిత పేరు వ్రాస్తే- 1 మార్కు

ii) సందర్భం: సరైన సందర్భం, ఎవరు ఎవరితో అన్నారు వ్రాస్తే - 1 మార్కు

iii) భావం: ఇచ్చిన వాక్యానికి సరి అయిన భావార్థం రాస్తే - 2 మార్కులు

**9. కింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థ తాత్పర్య ములు లు రాయండి 1x6=6**

| | |
|---|---|
| అన్వయ క్రమం పద విభజన | 1 మార్కు |
| ప్రతి పదానికి అర్థం సరిగా వ్రాస్తే | 4 మార్కులు |
| పద్యానికి తగిన తాత్పర్యము వ్రాస్తే | 1 మార్కు |

| | |
|---|---|
| i) పుట్టినన్నాడు + అ. | = నేను పుట్టిన రోజుననే |
| తడయిక | = ఆలస్యం చేయకుండా |
| తల్లిచేన్ | = తల్లి చేతను |
| తండ్రిచేన్. | = తండ్రి చేతను |
| విడువన్+ పడితిని. | = వదలివేయబడినాను |
| ఇప్పుడు. | = ఇప్పుడు |
| పతిచేతన్. | = భర్త చేతకూడ |
| విడువబడియాదన్ + ఒక్కో | = వదలి పెట్టబడతానో, ఏమో |
| నుడువులు, వేయున్. | = వేయి మాటలు |

ఇంకన్+ఏల. = మరింక ఎందుకు
ఈ + పాటి. = ఇంతటి ఫలాన్నే, ఇచ్చే
నోములు. = నోములు
తొల్లి. = పూర్వము
కడిగి. = పూనుకొని
నోచితిని. = నోచుకున్నాను
కాక +ఏమి. = కాకపోతే ఏమిటి
అనుచున్. = అనుకుంటూ
డేందమునన్ = హృదయములో
కందెన్. = బాధపడింది.

ii)

పుణ్యగుణ = పవిత్రమైన గుణములకు
ధాముడు. = నిలయమైనవాడగు
రాముడు. = శ్రీరాముడు
తమ్ముని గూడి. = తమ్ముడైన లక్ష్మణునితో కలసి
వచ్చి. = వచ్చి
మాల్యవంతమ్మునన్. = మాల్యవంతము అనే పర్వతము పైన
సైన్య సంఘము = సైనికుల సమూహము
ముదంబునన్. = సంతోషముతో
కొల్వగన్. = సేవిస్తుండగా
ఉండి. =ఉండి
భూమిపైన్. = భూమండలము పైన
మిమ్ములన్. = మిమ్మల్ని ( సీతాదేవిని)
చూచి రెండు + అనుచున్ = చూసిరండి అంటూ
మేటి = శ్రేష్ఠులైన
కపి + ఇంద్రులన్ = వానర శ్రేష్ఠులను
పుచ్చి. = పంపి
అందున్ = ఆ వానర వీరులలో
మొత్తమ్ముగన్. = గుంపుగా
మమ్మున్. = మమ్మల్ని
కొందరన్. = కొందరిని
దక్షిణ భాగము. = దక్షిణ దిశా భాగమును
చూడన్. = వెదకి చూడడానికి
పంపుచున్ = పంపుతూ

**10. కింది ప్రశ్నలలో ఒక ప్రశ్నకు ఇరవై వాక్యాలలో జవాబు రాయండి.** **1×5=5**

i) ఆడపిల్లలకు పెళ్ళిళ్ళు చేయాలంటే, పెళ్ళికుమారులకు దండిగా, కట్నాలు ఇవ్వవలసి వస్తోంది. అడిగిన కట్నము ఇచ్చి పెళ్ళిళ్ళు చేసినా, పెళ్ళి అయిన కొత్తలోనే, ఇంకా కట్నము తెమ్మని అత్తవారు బాధిస్తున్నారు. లాంఛనాల పేరుతో పెళ్ళికూతురు తల్లిదండ్రులను, అల్లుళ్ళు వేధిస్తున్నారు. పండుగ బహుమతులు అనీ, సారెలనీ, మోటారు సైకిళ్ళు, కారులు కావాలనీ, అల్లుళ్ళు అత్తమామలను పీక్కుని తింటున్నారు.

అడిగిన కట్నాలు, లాంఛనాలు, సారెలు ఇచ్చినా, కొత్త పెళ్ళికూతుళ్ళ అత్తమామలకు తృప్తి ఉండడం లేదు. ఇంక అత్తగారి సాధింపులు, అత్తగారు కళ్ళతో నిప్పులు చెరగడం, ఆడపడుచులు శత్రువులై ఆరళ్ళు పెట్టడం సాగుతోంది.

ఈ సాధింపులతో, వేధింపులతో విసిగి వేసారిన కొత్త పెళ్ళికూతుళ్ళు, ఆత్మహత్యలకు సిద్ధపడుతున్నారు. కొన్ని సందర్భాల్లో కొత్త పెళ్ళికూతుళ్ళను, అత్తమామలు కాపురానికి తీసుకువెళ్ళడం లేదు. కొంతమంది దుర్మార్గులు నవ వధువులను చంపివేస్తున్నారు. మళ్ళీ తమ కొడుకులకు పెళ్ళిళ్ళు చేసి క్రొత్తగా కట్నాలు తీసుకోవచ్చని వారు ఆశిస్తున్నారు.

ఆడువారిని అత్తమామలూ, ఆడపడుచులూ, రాక్షసులవలె పీడిస్తున్నారనీ, స్త్రీలంతా ఏకమై ఈ దుర్మార్గాన్ని ఎదిరించాలనీ, కలేకూరి ప్రసాద్, స్త్రీజాతిని ఉద్బోధించాడు.

తప్పులు లేకుండా అర్థవంతమైన జవాబు వ్రాసినచో పూర్తి మార్కులు ఇవ్వవచ్చు.

ii) సమాజంలో వచ్చిన మార్పుల పట్ల అద్దేపల్లి తన ఆవేదనను ఇలా తెలిపారు. అద్దేపల్లి ఆవేదన :

1. నాయకులూ, మేధావులూ, సినిమా తారలూ, తెలుగు టీచర్లూ బియ్యంలో రాళ్ళలా తెలుగులో ఇంగ్లీషు పదాలను కలిపి మాట్లాడుతూ, మన ప్రాణాలను నమిలి మ్రింగుతున్నారు.

2. విద్యాలయాల ద్వారా వ్యాపారం సాగిస్తున్న ఇంగ్లీషు కాన్వెంట్లు, పిల్లలకు ఇంగ్లీషు రైములను నేర్పిస్తూ, ఆ రైముల కుప్పిగంతుల క్రింద తెలుగు పాటల ఊపిరిని అణగద్రొక్కుతున్నాయి.

3. చెవులు పగిలేలా అరుస్తూ వచ్చి వేర్వేరు భావధారలు, ధన సముద్రంలో. కలుస్తున్నాయి. నిషేధింపబడిన కాబరే డాన్సులే, చట్టబద్ధమైన పాప్ డాన్సులుగా మారిపోయాయి.

4. సంప్రదాయం, ఆధునికత, సంస్కారం అనే మూడింటిని కలిపిన పంచకోళ్ళ కషాయం తాగుతున్న మాటలతో, కొత్త మనిషి తన అస్తిత్వాన్ని కాపాడుకోలేక కన్నీరు కారుస్తూ నిలబడ్డాడు. అంతర్జాతీయ వ్యాపారం అనే తుఫానులో మానవుడు తన సొంతముద్ర చెరిగిపోయిన వస్తువుగా మారాడు.

5. మనిషికి బదులు వస్తువును ఆరాధిస్తూ, ఆ వస్తువులను కొంటున్నాడు. ఒకప్పుడు అవసరం కోసం వస్తువులు కొన్న మానవుడు, ఇప్పుడు తన స్థాయి కోసం విదేశీ వస్తువులు కొంటున్నాడు. భవిష్యత్తులో తాను ఒక వస్తువు కావడం కోసం, మానవుడు తన జీవితాన్నే అమ్ముకుంటాడు.

6. ఈ రోజు మానవుడు, అనుభూతుల్ని విడిచిపెట్టి, ప్రకృతి చెట్టును పెంచి హైకూల పచ్చని ఆకులుగా ఊగుతున్నాడు. భవిష్యత్తులో గదిలోని కంప్యూటర్లోకి ప్రకృతిని తీసుకువచ్చి, సహజమైన ఆకుకంటే ఇంకా పచ్చని హైకూల్ని తయారు చేస్తాడు.

7. పూర్వపు ఆటలయిన కత్తి పడవలు, నెమలి కన్నులు, ఇసుక గూళ్ళు, బువ్వాలాటలు, కొమ్మ ఉయ్యాలలు, కోతి కొమ్మచ్చులు వంటి ఆటలన్నింటినీ నేటి మానవుడు వీడియోగేమ్సుగా మార్చుకుంటాడు. నేటి మానవుడు తన కాలు కదపకుండానే, ప్రపంచమంతా తిరిగివస్తాడు.

ఈ విధంగా సమాజంలో వస్తున్న మార్పుల పట్ల, అద్దేపల్లి "ఈ దారి ఎక్కడికి పోతుంది" అన్న వచన కవితలో తన ఆవేదనను వెల్లడించాడు.

Note :- అక్షరదోషాలు లేకుండా విషయ విశ్లేషణతో రాశిని సమగ్రమైన జవాబునకు పూర్తి మార్కులు ఇవ్వవచ్చు.

**11. కింది వానిలో ఒకదానికి సందర్భ సహిత వ్యాఖ్య రాయండి?** **1x4=4**

1. కవి / రచయిత పరిచయం: పాఠం పేరు , కవి పేరు వ్రాస్తే- 1 మార్కు

2. సందర్భం: సరైన సందర్భం, ఎవరు ఎవరితో అన్నారు వ్రాస్తే - 1 మార్కు

3. భావం: ఇచ్చిన వాక్యానికి సరి అయిన భావార్థం రాస్తే - 2 మార్కులు

**12. కింది ప్రశ్నలలో ఏదైనా ఒక దానికి సమగ్రంగా సమాధానం రాయండి? 1x6=6**

i) భూలోకంలో ఒక మానవుడు, 35వ ఏట మరణించాడు. ఆ మానవుడి ఆత్మను, మృత్యుదూతలు, మరో ప్రపంచంలోని న్యాయస్థానానికి, తమ పై అధికారులు ఆజ్ఞ ప్రకారం తీసుకువెడుతున్నారు. మధ్యలో మానవుడు లేచి, తాను బ్రతికే ఉన్నాననీ, తాను భూలోకానికి పోతాననీ, మృత్యు దూతలతో వాదించాడు. ఆ మానవుడి విషయంలో ఏదో పొరపాటు జరిగిందనీ, అతడు బ్రతికే ఉన్నాడనీ, మృత్యుదూతలు కూడా గుర్తించి, మానవుడి ఆత్మను, మరో ప్రపంచం న్యాయస్థానంలో అప్పగించారు.

అక్కడ ఆ న్యాయమూర్తి, కళ్ళులేని స్త్రీ. ఆ న్యాయమూర్తి, మానవుడి ఆత్మతో తమ లోకంలో తప్పు జరిగిందనీ, ఆ మానవుడికి, ఇంకా ఐదు సంవత్సరాలు ఆయుర్దాయం ఉందనీ, చెప్పింది. ఆ న్యాయమూర్తి చెప్పిన ప్రకారము, దేవదూతలు, మానవుడి ఆత్మను అతడి గ్రామంలో విడిచిపెట్టారు.

కాని, అప్పటికే ఆ మానవుడి శరీరాన్ని అతడి బంధువులు కాల్చివేశారు. మానవుడి ఆత్మ, తన శరీరం కోసం, వెదకింది. కానీ కనబడలేదు. మరో ప్రపంచానికి వెళ్ళి, తన శరీరాన్ని తనకు తిరిగి ఇమ్మని, న్యాయమూర్తికి ఫిర్యాదు చెయ్యాలని, మానవుడి ఆత్మ అనుకుంది.

మానవుడి ఆత్మ, ధర్మదేవతను పిలిచింది. యమలోకంలో కంటికి కనబడని ఒక భటుడు నవ్వుతూ, మానవుడి ఆత్మకు కనబడింది. తనకు లంచం ఇస్తే, న్యాయమూర్తి దర్శనం ఇప్పిస్తానని చెప్పింది. మానవుడి ఆత్మ తనకు జరిగిన అన్యాయాన్ని గూర్చి, ఆ భటుడికి చెప్పింది. తన శరీరాన్ని కాల్చివేశారనీ, తాను గబ్బిలం, కప్ప శరీరాల్లో దూరాననీ, ఆ బ్రతుకు తనకు నచ్చలేదనీ, తనకు ధర్మదేవత దర్శనం ఇప్పించమనీ, మానవుడి ఆత్మ ఆ భటుడిని కోరింది.

ఆ నవ్విన యమలోక భటుడు, మానవుడిపై జాలిపడి, అతడి ఆత్మను, ధర్మదేవత వద్దకు తీసుకువెళ్ళాడు. ధర్మదేవతకు, మానవుడి ఆత్మ, తన కష్టాన్ని చెప్పింది. తనకు మరొకడి బ్రతుకు వద్దనీ, జన్మరాహిత్యాన్ని ఇవ్వమనీ మానవుడి ఆత్మ, ధర్మదేవతను కోరింది.

అప్పుడు న్యాయమూర్తి, మానవుడి ఆత్మను," "నీవు నీ ఇష్టం వచ్చిన శరీరంలో ప్రవేశించు. నీకు పూర్ణాయుర్దాయం ఇస్తాను" అని చెప్పింది. తాను కొత్త జీవితం ప్రారంభిస్తాననీ, తన్ను ఓ అమ్మ కడుపులో పొరెయ్యమనీ, మానవుడి ఆత్మ ధర్మదేవతను కోరింది.

అప్పుడు ధర్మదేవత కరుణించి, ఆ మానవుడికి పూర్తి ఆయుర్దాయం ఇచ్చి, భూలోకంలో ఒక ప్రసూతి వైద్యశాలలో ప్రాణం లేకుండా పుట్టిన శిశువు శరీరంలో ప్రవేశించుమని, చెప్పింది. దానితో మానవుడి ఆత్మ, చనిపోయా డనుకొన్న శిశువు శరీరంలో ప్రవేశించింది.

ఈ విధంగా యమలోకంలో జరిగిన పొరపాటు కారణంగా, మరణించిన మానవుడు, తిరిగి మానవలోకంలోనే శిశువుగా, పూర్తి ఆయుర్దాయంతో పుట్టాడు.

ii) కృష్ణవేణి, ఓ పెద్ద మేడలో, పెరటి భాగం గదిలో, తల్లీ అన్నలతో, కాపురం ఉంటోంది. కృష్ణవేణికి ఓ నిరుద్యోగి అయిన అన్న, పక్షవాతం వచ్చి మంచమెక్కిన తల్లీ ఉన్నారు. కృష్ణవేణి, ఏదో ఉద్యోగం చేస్తోంది. కృష్ణవేణికి, మంచి తలకట్టు, మోకాళ్ళదాకా వేలాడే జడ, ఉన్నాయి. కృష్ణవేణి తెల్లారగట్టే లేచి, వంట చేస్తుంది. పగలల్లా ఆఫీసులో బండ పని, ఇంటికి వచ్చాక మళ్ళీ వంట. ఇదే ఆమె నిత్యకృత్యం.

కృష్ణవేణికి, చల్లని ఈదరగాలిలో బయటికి నడచి వెళ్ళి, హాయిగా రెండో ఆట సినిమా చూసి, పాటలు పాడుకుంటూ, తిరిగి ఇంటికి రావాలనే కోరిక ఉంది. ఎరగని మగవారితో కూడా, కృష్ణవేణి జంకు లేకుండా మాట్లాడుతుంది. కాని ఈమెకు చావు బాజాలు అంటే భయం. ఎందుకో తెలియదు.

కృష్ణవేణి, ఆ మేడ చివరి గదిలోకి, అద్దెకు వచ్చిన యువకుడిని గురించి, అన్నను అడిగింది. ఈమె అన్న. ఈమెపై చికాకు పడ్డాడు. ఆడపిల్ల కృష్ణవేణి, సంపాదించి తేవడం, నిరుద్యోగి అయిన, ఈమె అన్నయ్యకు, ఇష్టంలేదు. తనకు ఉద్యోగం దొరికితే, కృష్ణవేణిని, ఉద్యోగం మాన్పిద్దామని, కృష్ణవేణి అన్న అభిప్రాయం. కాని కృష్ణవేణి డబ్బు మీద అన్నకు ప్రేమ. ఉద్యోగం మీద మాత్రం కసి. కృష్ణవేణి చేసే త్యాగం వల్ల, ఎవరికీ లాభం కలగడం లేదు.

కృష్ణవేణి తన స్నేహితురాలు ఇందిరతో, తనకు రాను రాను బ్రతుకంటే అసహ్యం వేస్తోందని, తన అన్నకు ఉద్యోగం రావటంలేదనీ, తన తల్లి పక్షవాతంతో మంచం ఎక్కిందనీ, తన బాధలు చెప్పుకొంది.

కృష్ణవేణి మొదట్లో మంచి నిబ్బరంగా, ధైర్యంగా తిరిగేది. కృష్ణవేణికి, ఆమె అన్న ప్రవర్తన, అసహ్యం, తెప్పించింది. కృష్ణవేణికి, జీవితంపై విరక్తి పుట్టింది. కోపంతో, తన అన్న, తన పీక పిసికేస్తే ఎంతో హాయిగా ఉంటుంది కదా ! అనుకుంది.

ఇందిర అన్నను వెతకడానికి, కృష్ణవేణి కూడా, ఇందిరతో రోడ్డు పైకి వచ్చింది. చచ్చిపోవాలనే బుద్ధి, కృష్ణవేణికి పుట్టింది. ఆ మేడలోనే ఉండే తాత, దగాపడ్డ చెల్లెలయిన కృష్ణవేణికి, అణా పెట్టి, కాఫీ ఇప్పించాడు. చావడం మంచిది కాదని, కృష్ణవేణికి ధైర్యం చెప్పి, తాత ఈమెకు జీవితంపై ఆశలు కల్గించాడు.

సమగ్రమైన తప్పులు లేని జవాబుకు పూర్తి మార్కులు ఇవ్వ వచ్చు.

**13. కింది ప్రశ్నలలో నుంచి ఒక దానికి 20 వాక్యములలో సమాధానం రాయండి.** **1x6=6**

i) నాటక లక్షణాలను తెల్పి వికాస దశలను విశ్లేషించండి.

నిర్వచనం 1 మార్కు

వివరణ - 1 మార్కు

రకాలు - 2 మార్కులు,

నాటక సమన్వయం - ముగింపు - 2 మార్కులు

ముగింపునందు లేఖకుని అభిప్రాయం అనివార్యం. మొత్తం 6 మార్కులు

**నిర్వచనం :** "కావ్యానాం నాటకం రమ్యం" .

నన్నయ వాఙ్మయానికి ముందే నాటక సాహిత్యం కలదు. పాత్రల ద్వారా కథాంశము తెలియచేయునది. వివరణ : నాంది, ప్రస్తావన సూత్రదారుని ఆధ్వర్యంలో కొనసాగును. పాత్రల ఔచిత్యంను సంభాషణా చాతుర్యముతో నాటక ప్రాశస్త్యం ఏర్పడును. .

కావ్యము నాటకం రమ్యం అన్నను నాటక ప్రక్రియ చెప్పుకో తగ్గప్రాచుర్యం లేకపోవడానికి కారణాలు

1) రంగస్థలం లేకపోవుట

2) కావ్య రచనకు ఉన్న ప్రోత్సాహం నాటక రచనకు లేకపోవడం.

3) నటులకు సంఘంలో గౌరవం లేకపోవడం మొ||.

**రకాలు :** పౌరాణిక, చారిత్రక, సాంఘిక నాటకాలు, సాంఘిక నాటకం ద్వారా సామాజిక మార్పుకు తోడ్పడును.

రకాల సమన్వయం: సంఘ దురాచారాలను ఎలుగెత్తి చాటి, రూపుమాపుటకు తోడ్పడును.

**ఉదా :** 1) గురజాడ వారి కన్యాశుల్కం ఆనాటి సంఘ దురాచారమైన కన్యాశుల్కాన్ని రూపుమాపుటకు ఉపమోగపడుట.

2) కందుకూరి వారి బ్రాహ్మణ వివాహం, పాను గంటి వారి కంఠాభరణం మొ॥ వాటినే ప్రయోగాత్మక నాటకాలుగా అభివర్ణించవచ్చును.

**నాటక సమన్వయము :** ఇవి భావ వైవిధ్యతకు, రచనా ప్రయోగం, ప్రదర్శన ప్రయోగంగా వెలువడినవి. దేశభక్తి, పురాతన సంఘ సంస్కరణాత్మకంగా నిలుచును. ప్రజల్ని చైతన్యవంతులు చేయుటకు ఉపకరణములు. -

**ముగింపు** : నాటకంలో ప్రత్యక్ష అనుభవం కలుగును ప్రేరణకు ఉపయుక్తమగును. నవరసానుభవం కలుగును.

ii) శతక లక్షణాలు తెలిపి మీకు తెలిసిన ఒక శతకం గురించి వివరించండి .

శతకం అంటే ఏమిటో తెలిపి శతకానికి ఉండవలసిన లక్షణాలను వ్రాస్తే 2 మార్కులు

రెండు నీతి శతకాలు గురించి క్లుప్తంగా వివరిస్తే 4 మార్కులు

**14. ఈ క్రింది వానిలో ఒకదానికి జవాబునివ్వండి.** **1×4=4**

i) పరిచయం - 1మార్కు విశిష్టత - 1మార్కు, రచనాశైలి వివరణ - 2 మార్కులు = 4మార్కులు
కవి పరిచయం : పెద్దన వివరములు తెలుపుట. 1 మార్కు
రచయిత పరిచయం - విశిష్టత - 1 మార్కు

1) అష్టదిగ్గజాలలో అగ్రగణ్యులు
2) గజారోహణ, గండపెండేరం తొడిగించుకొనుట వంటి సత్కారాలతో పాటు ఆంధ్ర సాహితీలోకంచే ఆంధ్ర కవితా పితామహునిగా బిరుదును ఆర్జించిన సాహితీ కేసరి.

3.రాయల మనోరథానుసారం ఆంధ్ర సరస్వతీ విహారంనకు అనువైన ప్రబంధ ఉద్యానవన నిర్మాణానికి నాంది పలుకుట.

**రచనా శైలి:** - 2మార్కు

1) " అల్లసాని వారి అల్లిక జిగిబిగి" అను నానుడికి అక్షరరూపమును ఇచ్చిన ప్రబంధ కవి.

2 ) ఈ పద్యములు అన్నియు వర్ణనలకు ప్రతీకలు

3) సమాస బంధం లేని పద గాంభీర్యం.

4) ఉద్వేగంలేని శీఘ్రగమనం

5) పేలవత్వంలేని స్వభావికత

6) వీటికి మచ్చుతునకగా నిలిచిన ప్రబంధం మనుచరిత్ర.

ii) దూర్జటి శివభక్తుడు. పరమవైష్ణవుడైన శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలో శైవకవి వుండడం రాయల మత సహనానికి తార్కాణమని చెప్పాలి. లింగరాజకవి వ్రాసిన పెదకాళహస్తి మహాత్యం. మనుమడు కుమార ధూర్జటి వ్రాసిన కృష్ణరాయ విజయాన్ని బట్టి తెలుస్తున్నది. రాయల ధూర్జటి కవిత్వాన్ని "స్తుతమతియైన యాంధ్రకవి ధూర్జటి పల్కులకేల గల్గెనీ యతులిత మాధురీమహిమ అని ప్రశంసించాడట.

దూర్జటి కాళహస్తి మహాత్యం అన్న ప్రబంధాన్ని కాళహస్తీశ్వర శతకాన్ని వ్రాసాడు. దూర్జటి కాళహస్తి మహాత్యం ప్రబంధాన్ని కాళహస్తీశ్వరునికంకితంగా ఇచ్చాడు. స్కాందపురాణంలోని ఇతివృత్తాన్ని తీసుకొని వర్ణనలతో పెంచి దూర్జటి ఈ ప్రబంధాన్ని వ్రాసాడు. మూడు శివహభక్తిచే తరించిన కథ. తిన్నని కథ, నత్కీరుని కథ ఈ కావ్యంలో వున్నవి. దూర్జటి మొదటి వేశ్యాలోలుడై తర్వాత శివ భక్తుడైనాడని ఐతిహ్యం. అతడు రాజాశ్రయంలో వుండి కూడా తన కృతిని ఈశ్వరునికి అర్పించిన మహాకవి.

దూర్జటి శైలి ప్రాఢంగా మధురంగా వున్నది. ధారాళమైన పద్యశైలి అతనిది. రచన ఎక్కడా కుంటుపడకుండ నడిచింది. దూర్జటి కాళహస్తీశ్వర శతకం ధారాళమైన శైలిలో నడిచిన శతకం దేనిలో కవిభక్తి వైరాగ్యభావాలను ప్రకటించాడు. ఆత్మాశ్రయమైన కవిత్వానికి దూర్జటి శతకం మంచి ఉదాహరణ. దూర్జటి శివుని మీద గల తన భక్తిని, లోకమన్నా లైకిక సుఖాలన్నా తనకున్న విరక్తిని, అసహ్యతను ఈ శతకంలో భావతీవ్రతతో ప్రకటించాడు.

iii) తిరుపతి వేంకట కవుల రచనలు, కాలము, వివరించిన 1 మా

వేంకట కవుల అవధానాలు, నాటకాలు, ప్రసిద్ధిగాంచిన పద్యాలు వివరించిన 2 మా

చక్కని ముగింపు వ్రాస్తే 1 మా

***